ntnews.com
నమస్తే తెలంగాణ
శుక్రవారం 17 నవంబర్ 2023

# ఔర్ ఏక్ ధక్కా.. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం పక్కా

## నర్సాపూర్‌లో సునీతారెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయం: జడ్పీటీసీ మేఘమాల

కొల్చారం/వెల్దుర్తి/చిలిపిచెడ్, నవంబర్ 16: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని, చావునోట్లోకి పోయి తెలంగాణ సాధించిన కేసీఆర్ ఔర్ ఏక్ ధక్కా.. హ్యాట్రిక్ సీఎం కావడం తథ్యమని కొల్చారం జడ్పీటీసీ మేఘమాల ధీమా వ్యక్తం చేశారు. నర్సాపూర్‌లో గురువారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో కొల్చారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్సాపూర్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆశీర్వాదంతో సునీతారెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని, ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా భారీ స్పందన వస్తుందన్నారు. తొమ్మిదిన్నర ఏండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని మేఘమాల ధీమా వ్యక్తం చేశారు.



కొల్చారం: ప్రజా ఆశీర్వాద సభకు వెళ్లేముందు మాట్లాడుతున్న జడ్పీటీసీ మేఘమాల



కొల్చారం: చిన్నాఘన్‌పూర్ నుంచి ప్రజా ఆశీర్వాద సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



చిలిపిచెడ్: నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలిన సోమక్కపేట్ బీఆర్ఎస్ శ్రేణులు



కొల్చారం: పైతర నుంచి నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



చిలిపిచెడ్: నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలిన చండూరు బీఆర్ఎస్ శేణులు



కొల్చారం నుంచి డప్పు చప్పుళ్లతో ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కొల్చారం: నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న కోనాపూర్ గ్రామస్తులు



వెల్దుర్తి: శంశిరెడ్డిపల్లితండా నుంచి ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



వెల్దుర్తి: అరెగూడెం నుంచి ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొల్చారం: వసురాం తండాకు నుంచి ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న గిరిజనులు



వెల్దుర్తి నుంచి ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



నిజాంపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రాజు

## సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

నిజాంపేట, నవంబర్16: సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మావురం రాజు అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రం నిజాంపేటలో ఇంటింటి ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాజు ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల మైనార్టీ నాయకుడు ముస్తాఫ, కార్యకర్తలు ఉన్నారు.



నందిగామ: ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేస్తున్న కార్యదర్శి

## నందిగామలో ఓటర్ స్లిప్పులు పంపిణీ

నిజాంపేట, నవంబర్16: మండలంలోని నందిగామలో పోలింగ్ సెంటర్ 106, 107 పరిధిలోని ఓటర్లకు గురువారం పంచాయతీ కార్యదర్శి ఆరీఫ్‌హుస్సేన్, బీఎల్వోలు నాగరాజు, రామలక్ష్మి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి (కలెక్టర్) రాజర్షిషా ఆదేశాల మేరకు నందిగామ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు స్లిప్పులతోపాటు దానికి సంబంధించిన ఓటర్ గైడ్, సి-విజిల్ బ్రౌజర్‌ను అందజేశామని కార్యదర్శి ఆరీఫ్‌హుస్సేన్ తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు.



కొల్చారం కేజీబీవీలో మాట్లాడుతున్న డీఈవో రాధాకృష్ణ

## ఆడపిల్లలకు కౌన్సిలింగ్ అవసరం

● జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ

కొల్చారం, నవంబర్ 16: ఆడపిల్లలకు ముఖ్యంగా యుక్త వయసులో ఉన్న పిల్లలకి కౌన్సిలింగ్ చాలా అవసరమని జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ అన్నారు. కొల్చారంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అమ్మాయిలకు 'లర్నింగ్ కర్వ్' సంస్థ 'సేల్స్ ఫోర్స్' సహకారంతో ఏసీసెలారేట్ ప్లస్ అనే డిజిటల్ కౌన్సిలింగ్ స్పేస్‌ను గురువారం ప్రారంభించారు. ఆ స్పేస్‌లో పిల్లలకు ప్రొజెక్టర్, డిజిటల్ లైఫ్ స్కిల్స్ కరికులం, పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్స్, ఆర్ట్, స్టేషనరీ మెటీరియల్, ఎస్ఇఎల్ కార్డ్ గేమ్స్ ఇలా వివిధ రకాల వసతులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో రాధాకృష్ణ ఈ సౌకర్యం కల్పించిన సంస్థ వారిని అభినందించారు. కార్యక్రమంలో జీఈసివో సుకన్య,సెక్టోరియల్ అధికారి జ్యోతి, సేల్స్‌ఫోర్స్ ప్రతినిధి తాతాజీ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ధరణి, లర్నింగ్ కర్వ్ సంస్థ సీఈవో సుబ్బు, కో ఫౌండర్ గాయత్రి, సంస్థ ప్రతినిధులు శిరీష, స్వప్న, తులసి, ప్రణీత, కవిత, మహేశ్వరి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.